# 38. (102)

" ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త....నిత్యుడగు తండ్రి....అని అతనికి పేరు పెట్టబడును" యెషయా 9:6

పల్లవి: నా ప్రాణ ప్రియుడా యేసురాజా అర్పింతును నా హృదయార్పణ విరిగి నలిగిన ఆత్మతోను
హృదయపూర్వక ఆరాధనతో – సత్యముగా

1. అద్భుతకరుడా ఆలోచన – ఆశ్చర్య సమాధాన ప్రభువా బలవంతుడా బహు ప్రియుడా
మనోహరుడా మహిమరాజా – స్తుతించెదన్ ॥నా ప్రాణ॥

2. విమోచన గానములతో – సౌందర్య ప్రేమ స్తుతులతో నమస్కరించి ఆరాధింతున్
హర్షింతును నే పాడెదను నా ప్రభువా ॥నా ప్రాణ॥

3. గర్భమున పుట్టిన బిడ్డను – కరుణింపక తల్లి మరచునా మరచినగాని నీ వెన్నడు
మరువవు విడువవు ఎడబాయవు – కరుణరాజా ॥నా ప్రాణ॥

4. రక్షణాలంకారములను – అక్షయమగు నీ యాహారమున్ రక్షకుడా నా కొసగితివి
దీక్షతో నిన్ను వీక్షించుచు – స్తుతింతును ॥నా ప్రాణ॥

5. నీ నీతిని నీ రక్షణను – నా పెదవులు ప్రకటించును కృతజ్ఞతా స్తుతుల తోడ
నీ ప్రేమను నే వివరింతును – విమోచకా ॥నా ప్రాణ॥

6. వాగ్దానముల్ నాలో నెరవేరెన్ – విమోచించి నా కిచ్చితివే పాడెదను ప్రహర్షింతును
హల్లెలూయ హల్లెలూయ – హల్లెలూయా ॥నా ప్రాణ॥